నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | అక్టోబర్ 25. 2024 | www.navatelangana.com

బీసీ జాగ్పతి సేన మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ- జడ్చర్ల



బీసీ జాగృతి సేన మండల కార్యవర్గం ఎన్నికపత్రాలు అందజేసిన బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. జడ్చర్ల మండలకేంద్రం లోని విద్యా వనరులకేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. బీసీ జాగృతి సేన మండల ప్రచార కార్యదర్శిగా బూర్గుపల్లి గ్రామవాసి కావలిరాములు, మండలసహాయ కార్యదర్శి గా గుట్ట కాడిపల్లి గ్రామవాసి చెన్నయ్య, మున్సిపల్ టౌన్ ప్రధాన దర్శి గా మున్నూరు కాపు వెంకటేష్ లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేసిన బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ పదవి గ్రహితలు కావలి రాములు, చెన్నయ్య, మున్నూరు కాపు వెంకటేష్ మాట్లాడుతు మా పై నమ్మకం ఉంచి బాధ్యత లు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్, మండలకమిటీ సభ్యులకు ధన్య వాదములు తెలిపారు. బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో బీసీ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు బొల్లె మోని నిరంజన్, ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్, జిల్లా నాయకులు కుర్వగడ్డ పల్లి గోపాల్, మండలవర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్,టౌన్ ప్రెసిడెంట్ శివ రాములు మండలకార్యదర్శి సురభి రఘు తదితరులు పాల్గొన్నారు.

ధూమపానానికి యువకులు దూరంగా ఉండాలి

- డాక్టర్ శివకాంత్

నవతెలంగాణ- మిడ్జిల్



విద్యార్థులు యువకులు ధూమపానానికి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలతో ఆరోగ్యాలు క్షీణించి పోతాయని డాక్టర్ శివకాంత్ అన్నారు. ప్రపంచ పొగాకు నియంత్రణ వారోత్సవాల భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యం లో మండలంలోని రాణి పేట సబ్ సెంటర్ పరిధిలో ఉన్న సెంట్ మేరీ స్కూల్ల గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ డాక్టర్ శివకాంత్ మాట్లాడుతూ, పొగాకు దారా క్యాన్సర్ వ్యాధి వస్తుందని తెలిపారు. పొగాకు,గుట్కాలు, పాన్ పరాకులు, జార్థ, ధూపపానము ,బీడీలు సిగరెట్లు,వాడటం వలన గుండెకి ధించిన వ్యాధులు ,క్యాన్సర్ దీర్ఘకాలిక, ఊపిరితిత్తుల వ్యాధి ,మధుమేహం .క్షయ వ్యాధి మొదలగు వ్యాధులు సంభవిస్తాయని విద్యార్థులకు సూచించా యన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పొగాకు ద్వారా వచ్చే రోగాల పైన తల్లి దండ్రులకు విద్యార్థులు అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసాద్ సెంట్ మేరీ స్కూల్ హెచ్ఎం జోసఫ్,హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, జంగయ్య, సంపత్ కుమార్, ఏఎన్ఎంలు రాజేశ్వరి, అంజలమ్మ, ఆశ వర్కర్ రాధిక ,స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

27న సదర్ ఉత్సవాలు

నవతెలంగాణ- నవాబ్ పేట



హైదరాబాద్‌లో ధర్నా చౌక్ లో జరిగే 27న సధర్ ఉత్సవాలను మండల యాదవ సోదరులు విజయ వంతం చేయాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నా చౌక్ స్థలంలో యాదవ సదర్ సమ్మేళన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నారు. అలాగే యాదవ బంధువులు పెద్దలు యాదవ సామాజిక పుర ప్రముఖులు హాజరవుతున్నారన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నవాబుపేట్ మండల యాదవ సంఘం తరఫున అన్ని గ్రామాల నుండి యాదవ సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాసు యాదవ్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పెద్దలు మాజీ సర్పంచ్ బీజేపీ వెంకటయ్య,లంబ వెంకటయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్,నరేష్ యాదవ్,వేణుగోపాల్ యాదవ్, ముంత నర్సింలు యాదవ్, వెంకటరాజు యాదవ్, బంక ఆంజనేయులు యాదవ్,లక్ష్మయ్య యాదవ్,శ్రీకాంత్ యాదవ్ నరేందర్ యాదవ్, తుమ్మల గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

పొగాకు నిషేధించాలి

నవతెలంగాణ- నవాబ్‌పేట



జాతీయ పొగాకు నిషేధ దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రఫీక్ ఆదేశానుసారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పొగాకు ద్వారా ఉత్పత్తులను నిషేధించాలని అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ నవాబుపేట ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల ద్వారా అవగాహన ర్యాలీ తీసి ,ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎంపీహెచ్ఈఓ రాములు మాట్లాడుతూ పొగాకు తంబాకు గుట్కా పాన్ పరాక్ సిగరెట్ ద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అవన్నీ మానేయాలని సూచించారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ బాలమ్మ ,జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది డాక్టర్ శ్రీజ శ్రీనివాసులు ,విజయ ,జయశీల, సూపర్వైజర్స్ భవాని సింగ్‌శ్రీనివాసులు జిశరభ లింగం శ్రీనివాసులు శకుంతల రమాదేవి ,భాగ్య ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


అక్రమ బ్లాస్టింగ్‌లో పలువురికి గాయాలు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గట్టు మండలంలో నిర్మిస్తున్న భారత్ మాల రోడ్డు నిర్మాణ పనుల కోసం సమీపంలో గుట్టల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కాంట్రాక్టర్లు అక్రమంగా బ్లాస్టింగ్ చేయడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గత కొన్ని రోజులుగా గట్టు మండలం సల్కాపురం శివారులోని గుట్టల నుంచి జోరుగా బ్లాస్టింగ్ తవ్వకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు గానీ పోలీసులు గానీ పట్టించు కోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.భారత మాల రోడ్డు కాంట్రాక్టర్ లు చుట్టుపక్కల పొలాల రైతులకు సమాచారం ఇవ్వకుండా బ్లాస్టింగ్ చేయడంతో పొలంలో పని చేస్తున్న నవీన్ కుమార్ కు తీవ్రగాయాలయ్యాయి. అదే విధంగా పద్మమ్మ అనే మహిళ నడుము పై రాయి పడటంతో గాయలయ్యాయి. అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల గతంలో ఓ వ్యక్తి బ్లాస్టింగ్ కు ప్రాణాలు కోల్పోయాడని, తాజాగా మరి కొందరు గాయపడ్డారని, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ తక్షణమే అక్రమ బ్లాస్టింగ్ పనులను నిలిపి వేసి చర్యలు తీసుకోవాలని సల్కాపురం గ్రామస్తులు కోరారు.

సేవాలాల్ ఉత్సవ మండల కమిటీ అధ్యక్షులుగా నీల్యా నాయక్

నవతెలంగాణ- నవాబ్ పేట



నవాబుపేట మండల కేంద్రంలోని బంజారా భవన్ లో గిరిజన ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ సమావేశం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ అధ్యక్షతన సేవాలాల్ ఉత్సవ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గతంలో ఎన్నికైన సేవాలాల్ మహారాజ్ పాత రెండు ఉత్సవ కమిటీలను సమావేశం రద్దుచేసి నూతన కమిటీ ఎన్నుకున్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం కమిటీ, జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షు లుగా వద్యావత్ నీల్యా నాయక్,గౌరవ అధ్యక్షు లుగా విస్లావత్ చందర్ నాయక్,కేతావత్ లింబ్యా నాయక్ కేతావత్ రాజునాయక్,ప్రధాన కార్య దర్శిగా కేతావత్ నరసింహ నాయక్, ఉపాధ్యక్షులుగా కేతావత్ శంకర్‌నాయక్,విస్లావత్ తారాసింగ్ నాయక్, వత్యా వత్ గోవింద నాయక్, కేతావత్ లక్ష్మణ్ నాయక్, మూడవత్ లక్ష్మణ్ నాయక్, కోశాధికారిగా వడ్యవత్ తరుణ్ నాయక్,ఎల్.లక్ష్మణ్ నాయక్,కార్యదర్శులుగా కాట్రావత్ హరినాయక్, కేతావత్ భాస్కర్ నాయక్, కోళ్లగుట్ట భాస్కర్ నాయక్, ఎల్.ప్రేమ్ కుమార్ నాయక్,సహాయ కార్యదర్శులుగా వద్యావత్ చందు నాయక్,వి.రాజు నాయక్,కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు వడిత్య తులసీ రామ్‌నాయక్,మండల అధ్యక్షులు మూడవత్ సంతోష్ నాయక్,ప్రకాష్ నాయక్ పాల్గొన్నారు.

ధన్వంతరి జయంతి" ని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలి

నవతెలంగాణ- మహబూబ్ నగర్



నాయీబ్రాహ్మణుల ఆరాధ్య దైవం, భారతీయ ఆయుర్వేదానికి మూల పురుషులు ధన్వంతరి జయంతిని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని నిర్వహిం చాల ని నాయిని బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లయన్ సన్నాతన బాలరాజు విజ్ఞప్తి చేశారు. గురు వారం హైదరాబాదులో రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు మహబూబ్ నగర్ స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కలసి వినతి పత్రం ఇచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ..వెంటనే ముఖ్యమంత్రి గారి దృష్టికి దస్త్రం తీసుకోని వెళ్తున్నట్లు చెప్పినట్లు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లయన్ సనాతన బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఎం రవి, ఉపాధ్యక్షులు కర్వేన నర్సిములు, ఉపకోశాధికారి సనాతన బాలస్వామి, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు

పాలమూరుకు వలసలు

- మంత్రాలయం నుంచి మహబూబ్‌నగర్ దాకా..
- కర్ణాటక బెంగళూరు గుంటూరు పశ్చిమగోదావరి నుంచి పాలమూరుకు...
- కూలీల కొరతతో వ్యవసాయానికి ఆటంకాలు
- వర్షం ఆగడంతో ఒకేసారి పత్తి తీసే పనులు ప్రారంభం
- ఒక వ్యక్తికి 500 రోజు కూలి రవాణా చార్జీలు అదనం
- నష్టాల బారిన రైతులు

మంత్రాలయం నుంచి మహబూబ్‌నగర్ దాకా, గుంటూరు, ప్రకాశం, ఒంగోలు, నుంచి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు కూలీలు వలస బాట పట్టారు. ఒకప్పుడు ఈ జిల్లా నుంచి ముంబాయి .దుబాయ్ హైదరాబాద్ వంటి ప్రాంతాలకు కూలీలు వలసలు పోయి వలసల జిల్లగా ఉండేది.ఇప్పుడు పరిస్థితులు తారుమారయ్యాయి. పాలమూరు జిల్లాకే పలు ప్రాంతాల నుంచి వలసలు వచ్చి కూలీలుగా పనులు నిర్వహిస్తున్నారు. గతంలో తక్కువ వేతనంతో కూలీ పనులు చేసిన పాలమూరు ప్రజలకు నేడు రోజుకు రూ 500 కు పైగా చెల్లించాల్సిన పరిస్థితులు నెలకొన్నది. ఒకవైపు ప్రకృతి మరోవై పు కూలీల కొరత జిల్లా రైతులను పట్టిపీడిస్తున్నాయి.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో గుంటూరు జిల్లాలో పత్తి పంటను అధికంగా సాగు చేసేవారు. దిగుబడి సైతం అధికంగా ఉండేది. అక్కడ సాగునీటి పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయి. అయినా గుంటూరు పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల నుంచి



కర్నూలు జిల్లా ఉరుకుంద మండలం నెలకోస్గి ,ఎమ్మిగనూరు,రాయచూరు ప్రాంతాల నుంచి వచ్చి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూలి పనులు

చేసుకుంటున్నారు. ఇక్కడి రైతులు రోజుకు రూ.500 కూలి స్తున్నారు. రవాణా చార్జీ లు అదనంగా చెల్లిస్తున్నారు. కూలీల కొరత ఉండడంతో తప్పని పరిస్థి తులలో వలస కూలీల చేత పత్తి తీయించుకుంటున్నారు. ఈఏడాది అధిక వర్షాలతో 20 క్వింటాళ్ళు రావ లసిన పత్తి దిగుబడి 5,6 క్వింటాళ్ల కు మించి వచ్చే అవకాశాలులేవు. ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు సరిగ్గా రాక విత్తనాలు రెండు మూడు సార్లు విత్తినారు. అధిక వర్షాల వల్ల ఈసారి క్రిమి సంహారిక మం దులు పొలం పనులకు అధిక ఖర్చు అయింది. ఎకరాకు 35 నుంచి 40 వేల ఖర్చు అయినట్లు రైతులు చెప్తున్నారు. ఎడతెరిపిలేని వర్షాల వల్ల పత్తి తీయ డానికి అనుకూల వాతావరణం లేదు. దీంతో పత్తి ఎండి పొలంలో ఆరబోసినట్లుగా అయింది. ఇప్పుడు కాస్త వర్షాలు ఆగి పోవడంతో పత్తి తీయడానికి రైతులు కష్టాలు పడుతున్నారు. మంగనూరు బిజినపల్లి లట్టుపల్లి గంగారం భూత్పూర్ వెలికిచర్ల ప్రాంతాలలో ఉండే పత్తిని తీయడానికి రావులపల్లి సిలార్ పల్లి అమిస్తాపూర్ గోప్లాపూర్ అన్నసాగర్ గ్రామాల నుంచి కూలీలను ఆటోల ద్వారా టాటా ఏసీల ద్వారా పొలం పనులకు చేరవేస్తున్నారు. ఒక్కో కూలికి 500 రూపాయలు ఇవ్వడమే గాక రవాణా చార్జీలు రైతులే భరిస్తున్నారు. కొంతమంది కూలీలు కిలోకు 15 రూపాయల చొప్పున గుత్త మాట్లాడుకుని వెళ్తున్నారు. ఏ విధంగా చూసినా రైతులే తీవ్రంగా నష్టపోతున్నారు. గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, మంత్రాలయం పరిధి నుంచి కూలీలు వచ్చి పత్తిని తీస్తున్నారు. తెలకపల్లి మండలం తాళ్లపల్లి కార్వంగా పులిజాల మల్యాపురం నడిగడ్డ గ్రామాలకు మంత్రాలయం కర్నూలు నుంచి కూలీలు వచ్చి పనిచేస్తున్నారు.



సిండికేట్‌గా మారిన వ్యాపారులు

జిల్లాలు సీసీఐ కొనుగోలు ప్రారంభం పూర్తిస్థాయిలో కొనుగోలు తిరగడం లేదు. ఇప్పుడు అప్పుడు అంటూ చెప్పిన అధికారులు మార్కెట్లోకి కాటన్ వస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమైయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం 7520 ధర ప్రకటించినప్పటికీ సీసీఐ కొనుగోలు ప్రారంభం చేయడంలో ఆలస్యం అయ్యింది. దీంతో జిల్లాలో వ్యాపారులు సిండికేట్ గా మారారు. మొదట 7000 పెట్టి ఖరీదు చేస్తామని చెప్పినప్పటికీ సీసీఐ ప్రారంభం వ్యవహార శైలి వల్ల దళారి వ్యాపారులు వివిధ కారణాలతో క్వింటాలుకు ఐదువేలకు మించి కొనుగోలు చేయడం లేదు. అధిక తేమ రంగు మారడం దుమ్ము ధూళి ఉందని చెప్పి ధర తగ్గిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రైవేటు వ్యాపారస్తులు ఎలక్ట్రానిక్ కాంటాలు కాకుండా నాటు కాంటాలతో తూకం చేయడం వల్ల రైతులకు నష్టం జరుగుతుంది.

ఎకరాకు 5 క్వింటాళ్లు కూడా దిగుబడి వచ్చేలాగా లేదు

నాకున్న మూడు ఎకరాల్లో ప్రతి పంటలు సాగు చేశాను. ఎకరాకు 20 కింటాలు రావాల్సింది. ఇప్పుడు ఐదు కింటాలు కూడా వచ్చే అవకాశం లేదు. పత్తి తీయడానికి కూలీల కొరత ఏర్పడింది.రావులపాలెం అమిస్తాపూర్ భూత్పూర్ నుంచి కూలీలు వచ్చి పత్తి తీస్తున్నారు. ఎక రాకు అయ్యే పెట్టుబడి కంటే కూలీలకే అధిక ఖర్చు వుతుంది.

మల్లయ్య , గ్రామం కరువేనా
భూత్పూర్ మండలం మహబూబ్‌నగర్ జిల్లా



మంత్రాలయం నుంచి కూలీలు వచ్చారు

వర్షం ఆగగానే ఒకసారిగా వ్యవసాయం పనులు మొదలయ్యాయి. ఒక వైపు రబీ పనులు మొదలవగా మరోవైపు పత్తి తీత పనులు ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడింది. దీంతో కర్నూలు జిల్లా మంత్రాలయం నుండి ఎమ్మిగనూరు నుండి కూలీలను తీసుకొచ్చి పత్తి తీయించుకుంటున్నాం. ఒక్కో కూలీకి 500 ఇచ్చి పనులు చేయిస్తున్నాం.

గోవర్ధన్ రెడ్డి
నడిగడ్డ తెలకపల్లి మండలం నాగర్ కర్నూల్ జిల్లా



15 సీసీఐ కేంద్రాలు ప్రారంభించాం

నాగర్ కర్నూల్ జిల్లాలో 18 సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సింది. అందులో ఇప్పటికే 13 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం.మరో మూడు కొనుగోలు కేంద్రాలు త్వరలోనే ప్రారంభించబోతున్నాం. రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్మకాలు చేస్తే ప్రయోజనం. ప్రైవేటు దళారుల చేతుల్లో మోసపోవద్దని విజ్ఞప్తి.

స్వరణ్ సింగ్, డీఎంఓ, నాగర్ కర్నూల్

కంకర టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ- మిడ్జిల్



అధిక లోడుతో కంకర టిప్పర్లు రోడ్డుపై వెళ్లడంతో ఉన్న బీటీ రోడ్డు కంకర దేవి నడవడానికి కూడా రావడం లదని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గురువారం మండలంలోని బైరంపల్లి గ్రామానికి చెందిన రైతులు కంకర టిప్పర్లను అడ్డుకున్నారు. చేదు గట్టు గుట్ట నుండి అనుమతులు తీసుకొని కంకర టిప్పర్లు ఇష్టానుసారంగా అధికలోడుతో వెళ్లడంతో గ్రామం లో దుమ్ము ధూళి ఎక్కువై ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నారని తెలిపారు. ఇంతలోడుతో వెళుతున్న రాహన అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం కురువ గడ్డపల్లి నుండి దోనూరు వరకు బీడీ రోడ్డు మంజూరు చేసి వేస్తే టిప్పర్లు అధిక లోడుతో వెళ్లడంతో బీటీ రోడ్డు మొత్తం కంకర తేలి రైతులకు వాహనదారులకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని రోడ్డు అంతా గుంతల మాయమై ప్రమాదాలు సంభవిస్తున్న పాలకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం సంఘటన స్థలానికి మిడ్జిల్ పోలీస్ సిబ్బంది చేరుకొని జిల్లా అధికారులకు సమాచారం తీసుకెళ్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో అనంతరం టిప్పలను వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగయ్య, మల్లమ్మ , బీరయ్య, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళాలు చదువులో రాణించాలి

నవతెలంగాణ-ఇటిక్యాల

ఇటిక్యాల మండలం నక్కల పల్లి గ్రామం లో గురువారం జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు డీపీఆర్ ఓ అరీఫుద్దీన్ సారథ్యంలో మహిళా మేలుకో నీ బ్రతుకును మార్చుకో కళాకారుల ఆటపాట మహిళాలు చదువులో రాణించాలి, ప్రతి ఒక్కరు విద్యనీ నేర్చుకొని అన్ని రంగాలల్లో ముందు నడవాలని ఆట పాటలతో అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల్ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఇంచార్జి ఎండీ రాహుల్, కోఆర్డినేషన్, భూపతినాయుడు, కేశవులు, కవిత స్వామి, రమాదేవి, హజరత్, కృష్ణ పాల్గొన్నారు.



పాత పద్ధతి పాటించండి కుటుంబాలకు దూరం చేయకండి

- పదవ బెటాలియన్ పోలీసు సిబ్బంది భార్యలు

నవతెలంగాణ - ఇటిక్యాల

పాత పద్ధతి పాటించండి కుటుంబాలకు దూరం చేయకండని పదవ బెటాలియన్ పోలీసు సిబ్బంది భార్యలు అన్నారు. అలంపూర్ నియోజకవర్గం ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ విధానం ఉద్యోగ విధులు నిర్వహించాలని,పాత పద్ధతి పాటించండి కుటుంబాలకు దూరం చేయకండని గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తాలో పదవ బెటాలియన్ పోలీసు సిబ్బంది భార్యలు రోడ్డుపై ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే పోలీస్ విధుల నిర్వహణ కల్పించాలి,పాత పద్ధతి పాటించండి కుటుంబాలకు దూరం చేయకండని ఎర్రవల్లి మండల కేంద్రంలోని తెలంగాణ పోలీస్ పదవ పటాలం పోలీస్ కానిస్టేబుల్ భార్యలు చంటి బిడ్డలతో, కుటుంబ సభ్యులు గురువారం సాయంకాలం ఎర్రవల్లి చౌరస్తాలోని 44వ జాతీయ రహదారిపై



నిరసన చేస్తూ గంటపాటు ధర్నా నిర్వహించారు. తమిళనాడు ఇతర రాష్ట్రాల్లో ఒకే పోలీస్ ఒకే ఉద్యోగ విధుల నిర్వహణ విధానాన్ని అమలు చేస్తున్నారు, అదేవిధంగా రాష్ట్రంలో అమలు చేయాలని టిజీఎస్ పోలీస్ కానిస్టేబుల్ భార్యలు నినాదాలు చేశారు. గతంలో 15 రోజులకు ఒకసారి ఉద్యోగ విధులకు వెళ్లేవారు అది కాస్తా నెలకు 26 రోజులు పెంచడంతో ఇంటి దగ్గర ఉన్న తమ పిల్లల బాగోగులు, అత్తమామలు వృద్ధుల సమస్యలు వస్తే తాము ఎవరికి చెప్పుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకసారి రెండు నెలలు మూడు నెలలు కంపెనీల బందోబస్తుకు తమ భర్తలు వెళుతున్నారని తెలిపారు. అలాంటి సందర్భంలో ఇంటిలో ఉండి ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి తమకు ఏర్పడిందని వారన్నారు. విధులకు వెళ్లి వచ్చిన తమ భర్తలకు తమ పిల్లలు గుర్తుపట్టలేని పరిస్థితుల్లో కి వెళ్తున్నారన్నారు.తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించి తమ భర్తలకు పాత పద్ధతిలో ఉద్యోగ విధులు కల్పించాలి, లేకపోతే ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ ఉద్యోగ విధులు నియమించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్, కోదండాపూర్ ఎస్సై స్వాతి నచ్చ చెప్పే ప్రయత్నం చేయగా కొంతసేపు వాగ్వివాదం చోటుచేసుకున్నది. శాంతినగర్ సీఐ టాటా బాబు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధర్నాను వివరింప చేశారు.

చందా బుక్కులను విడుదల



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయిపల్లి శివారులో గల దుందుభి వాగు పై ఉన్న అయ్యప్ప దేవాలయంలో గురువారం ఆలయ కమిటీ చందా బుక్కులను రిలీజ్ చేశారు. ఆలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మర్రిపాడుగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ రెండవ తేదీ నుండి మాలాధారణ కార్యక్రమం ఉంటుం దన్నారు. ఆ రోజు నుండే అన్నదాన కార్యక్రమం ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఈ దేవాలయానికి నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వెళ్లే సమయంలో భక్తులకు అన్నదానం నిర్వహిం చాలలన్నారు. అన్నదానం అల్పాహారం పదిహేను వేల రూపాయలు చెల్లించాల్సిందిగా ఉంటుందని పలు వురు సూచించారు.ఆలయ కమిటీ చైర్మన్ మరిపెడగ రమేష్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, గౌరవాధ్యక్షులుగా కేతిరెడ్డిపల్లి గిరిధర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు సాదు వెంకటరెడ్డి. రైల్వే శీను. మర్రిపాడుగా గోపాల్ రెడ్డి, సాయి కృష్ణ, మాజీ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి, ఎంపీపీ బి యాదగిరి గౌడ్, బిక్షపతి, ప్రభు లింగం, పెద్దపల్లి శంకర్. సాటి శ్రీనివాస్ యాదవ్, రాములు టీచర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై తిరుపాలజీ

నవతెలంగాణ బాలానగర్



రోజురోజుకు పెరిగి పోతున్న సైబర్ నేరగాళ్ల చేతిలో మోస పోవద్దని ఎస్సై తిరుపాలజీ అన్నారు. గురు వారం బాలా నగర్ మండల కేంద్రంలో ఎస్సై తిరుపాలజీ ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించారు. పసిపిల్లలకు ఫోన్లు ఇవ్వరాదన్నారు. ఎవరికి ఆధార్ కార్డులు ఫోన్ లింకులు చెప్పదార రాదని సూచించారు. తమకు తెలిసిన వారు అయితేనే ఫోన్లు ఇవ్వాలని లేనిచో ఫోను ఎవరికి ఇవ్వరాదని సూచించారు. ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ నెంబర్లు ఎవరికి చెప్పరాదని అన్నారు.

మహారాష్ట్ర దిగ్రస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చ్చార్జిగా ఎమ్మెల్యే మేఘారెడ్డి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

మహారాష్ట్రలోని దిగ్రస్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జిగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నియమితులయ్యారు. గురువారం ఆయన స్థానిక పార్టీ నేతలతో సమావేశమై అక్కడి రాజకీయ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారికి సూచించారు. అంతకు ముందు పార్టీ నాయకుడు మాణక్‌రావు ఠాక్రే కుమారుడు రాహుల్ ఠాక్రే ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.

రేపు చిన్నారులకు గుండె వైద్య శిబిరం

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ-వనపర్తి /వనపర్తి రూరల్

గుండె సమస్యలున్న చిన్నారుల కోసం శనివారం జిల్లా కేంద్రంలో టీచర్స్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్‌రెడ్డి, ఆర్‌బీఎస్‌కే అధికారి పరిమిల గురువారం వేరు వేరు ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌ఎండీసీ సౌజన్యంతో హృదయ ఫౌండేషన్ హైదారాబాద్ వారి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించే వైద్య శిబిరంలో పిడియాట్రిక్, కార్డియాలజీ స్పెషలిస్టులు వైద్య సేవలు అందిస్తారని, 2డీ, ఎకో టెస్టులు కూడా నిర్వహిస్తారన్నారు. వైద్య శిబిరాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. శిబిరానికి వచ్చే వారు పాత రిపోర్టులతో పాటు, తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విధిగా తెచ్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9154289381 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

నవంబర్ 10,11వ తేదీన సీపీఎం జిల్లా మూడో మహాసభలు

• సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-వనపర్తి



విలేకరులతో మాట్లాడుతున్న జబ్బార్

భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్టు (సీపీఎం) వనపర్తి జిల్లా మూడో మహాసభలను నవంబర్ 10,11 తేదీల్లో వీపనగండ్ల మండల కేంద్రంలోని కామ్రేడ్ నరసింహానగర్‌లో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ తెలిపారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 10వ తేదీన సాయంత్రం 4గంటలకు మండల కేంద్రంలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు సీపీఎం కేంద్ర, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎం ఆధ్వర్యంలో జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, మధ్యతరగతి, ఉద్యోగులు, సామాజిక వర్గాల వారీగా అన్ని రంగాల్లోనూ అనేక ఆందోళన, పోరాటాలు, సదస్సులు, సెమినార్లు నిర్వహించామని తెలిపారు. అయినా ఇంకా జిల్లాలో అనేక రకాల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించి పోరాటాల ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు



ఎంపీఓకు వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-మదనాపురం

గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మదనపురం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించి ఎంపీఓ ఉసేనప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండ్ల రాజు, నిక్సన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదన్నారు. నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 5,6 తేదీల్లో జరిగే 48 గంటల రిలే దీక్షలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకుడు వెంకటరాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అంజి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మధు, కార్యదర్శి జాంగీర్, రాములు, రవి, నాగన్న, ఖాదర్, భాస్కర్, గాలెన్న, మొగులమ్మ, లక్ష్మమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడితే శిక్ష తప్పదు

• మండల ప్రత్యేకాధికారి మల్లిఖార్జున్



సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి మల్లిఖార్జున్

నవతెలంగాణ-మదనాపురం

బాలలపై లైంగిక వేదింపులకు పాల్పడితే కఠిన శిక్షలు అనుభవించక తప్పదని మండల ప్రత్యేకాధికారి మల్లిఖార్జున్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో గురువారం వివిధ శాఖల మండల అధికారులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు అమ్మాయిలు, బాలలపై శారీరకంగా, మానసికంగా కానీ దాడులకు పాల్పడితే చట్ట ప్రకారం శిక్షార్హులన్నారు. మానవ అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా చిన్నారులపై దాడులకు పాల్పిడితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే జరిమానాతో పాటు జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. బాల బాలికలను ప్రోత్సహిస్తూ మంచి నైపుణ్యం వైపుకు నడిపిస్తే ప్రయోజకులవుతారన్నారు. అనంతరం తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఎస్సై శేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి ఫారూఖ్ హుస్సేన్, ఇన్‌చార్జీ డీడబ్ల్యుఓ లక్ష్మమ్మ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి వైద్యురాలు భవాని రెడ్డి, ఎంపీఓ ఉసెనప్ప, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేకాధికారుల సమావేశం

నవతెలంగాణ-వీపనగండ్ల

ఎంపీడీవో కార్యాలయంలో గురువారం 2 గంటలకు గ్రామ, మండల స్పెషల్ అధికార్లకు ప్రత్యేక సమావేశం, మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమా వేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

26 నుంచి వీపనగండ్లలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్, కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలో దీపావళి గంగమ్మ పండుగ సందర్భంగా 26వ తేదీ నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ, క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు బంధు మండల మాజీ అధ్య క్షుడు మల్లయ్య యాదవ్, బీజేపీ రాష్ట్ర యువ నాయకుడు ధారాసింగ్, వీపన గండ్ల ప్రభుత్వ ఉపాధ్యాయుడు జొల్లు గంగన్న సహకారంతో అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు 9493207060, 6300476059 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

సన్న రకం వరి ధాన్యంపై అవగాహన ఉండాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలకు అవగాహన ఉండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం నాగవరంలోని రైతువేదికలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో పీపీసీ నిర్వాహకులకు సన్న రకం వరి ధాన్యం గుర్తించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సారి ప్రభుత్వం సన్నాలకు రూ. 500 బోనస్ కల్పిస్తోందని అందుకుగాను ధాన్యాన్ని గుర్తించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ గ్రేయిన్ కాలిబర్ మీటర్‌ను తీసుకొని ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకోవాలన్నారు. ఏదైన కొనుగోలు కేంద్రం నుంచి తప్పుగా ధాన్యాన్ని లోడ్ చేసినట్లు తేలితే చర్యలు తీసుకుంటామన్నారు. అసలైన సన్నాలు వేసిన రైతులు నష్టపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే ఏఈఓలను సంప్రదించలని సూచించారు. వర్ష సమాచారంపై అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని పీపీసీ ఇన్‌చార్జీలను ఆదేశించారు.

రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ

జిల్లా కేంద్రంలోని కేడీఆర్ నగర్‌లో ఉన్న 16వ నెంబర్ రేషన్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ దుకాణంలో సరుకులకు సంబంధించిన రిజిష్టర్లు, బయోమెట్రిక్ సమయానికి లేకపోవడంపై డీలర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈవీఎం గోదాం..

ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న ఈవీఎం గోదాంను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతి నెల చేసే తనిఖీల్లో భాగంగా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు. ఆయా కార్యక్రమాల్లో పౌర సరఫరాల శాఖ డీఎం ఇర్ఫాన్, డీసీఓ ప్రసాదరావు, డీసీఎస్‌ఓ కాశీ విశ్వనాథ్, డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఆర్డీవో పద్మావతి, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ఏఈఓ లు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రేషన్‌షాపులో బియ్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సురభి

పెంచిన వేతనాలు చెల్లించండి

• ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ధర్నా

నవతెలంగాణ- వనపర్తి

అంగన్‌వాడీలకు పెంచిన వేతనాలను వెంటనే ఇవ్వాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) వనపర్తి ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలంటూ మినీ అంగన్వాడీ టీచర్లు గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే మేఘారెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న ఆంజనేయులు మాట్లాడుతూ దశల వారి పోరాటాల ఫలితంగా మినీ అంగన్‌వాడీల స్థాయి పెంచుతూ 2024 జనవరిన రాష్ట్ర ప్రభుత్వం అందులో పని చేస్తున్న వారికి ప్రమోషన్ ఇచ్చిందన్నారు. కానీ ఆర్థిక శాఖలో అప్డేట్ కాలేదని పూర్తి జీతం ఇవ్వలేదన్నారు. మినీ అంగన్వాడీ టీచర్లు హెల్పర్ విధులు, టీచర్ విధులు నిర్వహిస్తూ అనేక రకాల ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. రాష్ట్రంలో 4,000 మంది వనపర్తి జిల్లాలో 42 మంది మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఆయా కేంద్రాల్లో నేటికీ మినీ టీచర్లే రెండు విధులు నిర్వహిస్తున్నార న్నారు. బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలు చెల్లించాలని, ఖాళీ అంగన్‌వాడీ పోస్టులు, హెల్పర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పర్సనల్ సెక్రెటరీ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.శారద, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షురాలు జి. జ్యోతి, ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి సుమతి, మినీ అంగన్వాడీ టీచర్లు ఎం.కవిత, అనిత, ఈ. లక్ష్మీ, ఆర్.నేత, పుష్పలత, ఆర్.చంద్రకళ, కే.సరిత, పి.లక్ష్మి, పి.ఈశ్వరమ్మ, ఈజ్య, సుజాత, ఆర్.ఎన్.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పర్సనల్ సెక్రెటరీకి వినతి పత్రం ఇస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకులు

వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

• వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు

నవతెలంగాణ-వీపనగండ్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలతో పాటు, వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని తుంకుంట గ్రామంలో వికలాంగులు, వృద్ధులు వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వహీద్‌కు వినతి పత్రం అం దజేశారు. ఈ సందర్భంగా మేకల ఆంజ నేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వృద్ధులు, వితంతువు వికలాంగులు, ఒంటరి మహిళలు చేనేత కార్మికులకు పింఛన్లు రూ. 2,016 నుంచి రూ.4,016, వికలాంగులకు రూ. 3,016 నుంచి రూ.6,016 పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా అమలు చేయడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు పోటీపడి పెంచుతున్నాయని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న పింఛన్ డబ్బులు వారికి సరిపోక జీవనం కష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పెంచిన పింఛన్ డబ్బులు పంపిణీ చేయాలని లేకుంటే వృద్ధులు, వికలాం గులు, ఒంటరి మహిళలు, వితంతువులు, చేనేత కార్మికులను సమీకరించి జిల్లా కేంద్రంలో ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు బాలకృష్ణ, వృద్ధులు బారయ్య, బాలకృష్ణ, గోపాల్‌రెడ్డి, నాగన్న, చంద్రమ్మ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇస్తున్న వృద్ధులు, వికలాంగులు

చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటే కఠిన శిక్షలు

నవతెలంగాణ-వనపర్తి

పౌరులు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనర్లుకు వాహనాలు ఇవ్వరాదని, బాల్యవివాహాలు చేయరాదని, పిల్లల చేత పనులు చేయించరాదని తల్లి దండ్రులకు సూచించారు. మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు, యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకొని సన్మార్గంలో పయనించాలని సూచించారు. లోక్ అదాలత్‌లో ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని అరుహ్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి లీగల్ కౌన్సిల్ డేగల కృష్ణయ్య మహిళా చట్టాలపై విద్యార్థు లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులచే చట్ట వ్యతిరేక కార్యక్రమా లకు పాల్గొనబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సదస్సులో సఖి కేంద్రం నిర్వాహకురాలు ఎం.కవిత న్యాయవాదులు నరేందర్, బాబు, భరణి, కళాశాల ప్రధానాచార్యులు విజయ్ కుమార్, కళాశాల నిర్వహ కురాలు స్వప్న, అధ్యాపకులు భాను, అశోక్ సాగర్, శివరాజ్, శేఖర్ గౌడ్, రమేష్ నాయక్, రాములు, శివ, కృష్ణయ్య, లోకదాలత్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయ సేవాధి కార సంస్థ కార్యదర్శి వీ.రజని

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చెర్మెన్ వెంకట్రాములు యాదవ్ మాతృ మూరి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం గ్రామానికి చేరుకుని వెంకట్ రాములు యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల జన గామ జిల్లాలో రోడ్డు ప్రమాదంలో మరణించిన భరత్, అనారోగ్యంతో మృతి చెందిన పుట్ట_మొని రాములు, తిర్మలాయ పల్లె గ్రామానికి చెందిన నాయిని జ్యోతి కుటుం బాలను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్‌కుమార్ రెడ్డి, మాజీ సర్పంచులు వంగూరు విజ యేందర్ రెడ్డి, కోట్ల తిరుపతయ్య, అనిమొని మాసన్న యాదవ్,రాజ్ కుమార్, రాములు, తదితరులు ఉన్నారు. అదేవిధంగా రాజ్యసభ మాజీ సభ్యుడు రావుల చంద్రశేఖరరెడ్డి మదనాపురం మార్కెట్ డైరెక్టర్ దేశి వెంకటేష్‌ను పరామర్శించారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

బీఆర్ఎస్ వార్డు సమావేశాలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను తిరస్కరిస్తూ, వ్యతిరేక విధానాలను ఎండ గట్టెందుకు గురువారం వనపర్తి పట్టణం లోని 17,18,19,20 వార్డుల్లో బీఆర్‌జిల్లా నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ విధానాలను వివరిస్తూ ఈనెల 29న వనపర్తిలో మాజీ మంత్రి హరీశ్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గ్రంథాల సంస్థ మాజీ అధ్యక్షుడు బి.లక్ష్మయ్య పార్టీ నాకులు రమేష్ గౌడ్, జిల్లా నాయకులు గంధం బాలపీరు, విజయ కుమార్, గంధం పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి

• మంత్రి జూపల్లికి కాంగ్రెస్ నాయకుల వినతి




మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

వీపనగండ్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ మండల నాయకులు బసవరాజ్ గౌడ్ గురువారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో ఉన్న విద్యుత్ కార్యాలయాన్ని వినియోగంలోకి తేవాలని, సబ్ స్టేషన్‌లో సిబ్బందిని నియమించి, నూతన భవనం నిర్మించాలని, మండల మహిళా సమైక్య భవనం, తాసిల్దార్ కార్యాలయ భవనం, గ్రామ మహిళా సంఘం భవనం, నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలని మంత్రిని కోరారు. పాత పశువైద్య కేంద్రం భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించడంతో పాటు వైద్యుడు, సిబ్బందిని నియమించాలన్నారు. 30 పడకల ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని నియమించి 24 గంటలు వైద్యం అందేలా చూడాలన్నారు. వీపనగండ్ల నుంచి కల్వరాల మీదుగా కేతపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, వీపనగండ్ల నుంచి బెక్కం రోడ్డు నిర్మాణం చేపట్టాలని, సింగోటం, గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ నిర్మించాలని, సివిల్ సప్లై గోదాం నిర్మాణం, ఉద్యాన శాఖ, సీఐ కార్యాలయం, సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని, మామిడి మినీ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని, బీసీ హాస్టల్ భవనాలను మరమ్మతు చేపట్టి, ఎస్సీ గురుకుల పాఠశాలను వీపనగండ్లకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ కోర్సులు ఏర్పాటు చేయాలని, జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సు, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు రవీందర్ రెడ్డి, వైఎస్ వెంకటయ్య, భరత్ రెడ్డి, గోపి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ -వనపర్తి రూరల్



మాన్యానాయక్‌ను పరామర్శిస్తున్న నిరంజన్‌రెడ్డి

ఘణపురం మండలం వసురం తండాకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకులు మాన్యా నాయక్ ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తండాకు వెళ్లి మాన్యానాయక్‌ను పరామర్శించి యోగ`క్షేమాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని అండగా నేనుంటానని భరోసానిచ్చారు. వసురం తండాను నూతన గ్రామ పంచా యతీగా ఏర్పాటు చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, రాళ్ల కృష్ణ య్య, సౌమ్యా నాయక్, రంగారెడ్డి, నందిమల్ల అశోక్, బాల్రెడ్డి, శరత్, ప్రతాప్, మాజీ సర్పంచ్ గౌడ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

టీ స్టాల్ ప్రారంభం

చిమ్మనగుంట పల్లె గ్రామానికి చెందిన జి.సురేష్, జి.అంజి సోదరులు పాంరెడ్డి పల్లి వద్ద ఏర్పాటు చేసిన టీస్టాల్‌ను గురువారం మాజీ మంత్రి నింజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి పొంది పలువురికి ఉపాధి చూపిఆదర్శంగా నిలవాలన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | అక్టోబర్ 25, 2024 | www.navatelangana.com



మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బల్మూరు

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని నల్లచెరువు, తుమ్మెన్‌పేట గోదల్, కొత్తపల్లి గ్రామాల్లోని చెరువులలో చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మత్స్య శాఖ ఆధ్వర్యంలో 100శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముదిరాజు గంగపుత్ర సోదరులందరూ కూడా చేపల పెంపకం వాటి అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మత్స్యశాఖ, సహకర సంఘాల సొసైటీ సభ్యులు చెరువులో విడిచిన చేపలను సంఘాలు సొసైటీల వారిగా విభేదాలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రజిత, మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, నాయకులు నర్సింగరావు, కాశన్న యాదవ్, నర్సింగ్ రావు, రాంప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య శ్రీనివాసులు, మైసన్న, అధికారులు, నాయకులున్నారు.

ఐద్వ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కందికొండ గీత

నవతెలంగాణ-కందనూలు



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభలు కొత్త గూడెం పట్టణంలో 21, 22, 23 తేదీల్లో జరిగిన మహాసభల్లో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కందికొండ గీత రాష్ట్ర సహాయక కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం సమాజంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు.

మండల కార్యదర్శిగా చింతల నాగరాజు

నవతెలంగాణ-ఉప్పునుంతల



సీపీఐ(ఎం) 4వ మండల మహాసభలో నూతన మండ ల కార్యదర్శిగా మరోసారి చింతల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా ఎం.రామస్వామి, జి.వెంకటయ్య పి.శ్రీరాములు, ఉస్సేన్‌లు ఎన్నికయ్యారు.

'ఎల్ఆర్ఎస్ ప్రక్రియకు సహకరించాలి'



నవతెలంగాణ-వెల్దండ

ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానులు నమోదు ప్రక్రియకు సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మణ్ కోరారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గ్రామ పంచాయతీ లే అవుట్‌ల ద్వారా ప్లాట్లు కొనుగోలు చేసి ఎల్ఆర్ఎస్ నమోదు ప్రక్రియకు దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానులతో కలిసి ప్లాట్లను పరిశీలించి ఎల్ఆర్ఎస్ నమోదు ప్రక్రియ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ ప్లాట్లను ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. మండలంలో 3,636మంది ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో 324మంది మాత్రమే ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పూర్తి చేసుకున్నారన్నారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పూర్తి చేసుకుని ప్లాట్ల యజమానులు వెంటనే ఆ గ్రామాలకు కార్యదర్శులను సంప్రదించి క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొట్ర గ్రామ కార్యదర్శి భాస్కర్ తదితరులున్నారు.

'అయోడిన్ ఉన్న ఉప్పుని వాడాలి'



నవతెలంగాణ - తిమ్మాజిపేట

అయోడిన్ ఉన్న ఉప్పును మాత్రమే వాడాలని వైద్య అధికారి ఇస్మాయిల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్య సిబ్బంది మండలంలో అయోడిన్ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా పాఠశాల, బీసీ హాస్టల్లో, యూపీఎస్ పాఠశాలలో స్టాల్ డిటెక్షన్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంపిలను సేకరించి జిల్లాకు పంపించారు. కస్తూర్బా పాఠశాలలో అయోడిన్ తక్కువగా ఉప్పును వాడుతున్నారని అయోడిన్ వున్నా ఉప్పును మాత్రమే వాడాలని వైద్య సిబ్బంది తెలిపారు. అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్‌కు సంబంధించిన వ్యాధులు వస్తాయన్నారు. అలాగే పిల్లలలో బుద్ధిమాంద్యం వస్తుందని తెలిపారు. అయోడిన్ ఉన్న ఉప్పును వాడితే ఇలాంటి రోగాలు రాకుండా నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ మణికుమార్, ఫార్మసిస్టు బాలరాజు, ఏఎన్ఎం చంద్రకళ, ఆశా వర్కర్ బాలమణి తదితరులు ఉన్నారు.

ఉప్పల వెంకటేష్‌ను కలిసిన కొట్ర గ్రామ నాయకులు

నవతెలంగాణ-వెల్దండ



మిషన్ భగీరథ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ను గురువారం మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని ఉప్పల వెంకటేష్‌ను గౌడ సంఘ నాయ కులు కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆలయం నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఉప్పల వెంకటేష్ వారికి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అల్లాజీ గౌడ్, మల్లయ్య గౌడ్, జంగయ్య గౌడ్, శీను గౌడ్ తదితరులు ఉన్నారు.

జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీని సన్మానం

పెద్దకొత్తపల్లి : నూతనంగా జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీగా జిల్లా కేంద్రంలో పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ రవికుమార్‌ను మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని విద్యుత్ సమస్యలను వివరించారు. ఆయన వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకొని గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీకి కృతజ్ఞతలు తెలిపి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసారు. కార్యక్ర మంలో ముష్టిపల్లి మాజీ సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, మాజీ వైస్ చైర్మన్ గువ్వల రాములు, బాలస్వామి, దస్తగిరి ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రానికి చెందిన భవన నిర్మాణ తాపీ సభ్యుడు గుట్టకాడి బాల స్వామి మరణించాడు. విషయం తెలిసిన గ్రామ భవన నిర్మాణ తాపీ సంఘం అధ్యక్షులు కొల్లే తిరుపతయ్య, ఉపాధ్యక్షులు కుంటి తిరుపతయ్య సాగర్, భవన నిర్మాణ తాపీ అందరూ కలిసి మృతుడు బాలస్వామి ఇంటికి వెళ్లి అతని పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నవంబర్ 8న ఉమ్మడి జిల్లా కేంద్రంలో బీసీ కమిషన్ చైర్మన్ పర్యటన

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నేతృత్వంలో నవంబర్ 8న మహబూబ్‌నగర్ కలెక్టరేట్లు సమావేశం కానున్నట్లు నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు బీసీ కమీషన్ చైర్మన్, బృందం సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు నవంబర్ 8న మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి ఉదయం 10గంటలకు చేరుకోవాలని తెలిపారు. బీసీ కమిషన్ సభ్యులు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారు అనగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకంగా బీసీ కమీషన్ బృందానికి అందజేయవచ్చును. అభ్యర్థనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్‌ను పూరించి 5 సెట్లను మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) కల్వకుర్తి, ఊరుకొండ, వెల్దండ మండలాల కల్వకుర్తి ఏరియా కమిటీ మహాసభ కల్వకుర్తి విద్యానగర్‌లోని యూటీఎఫ్ భవనంలో ఘనంగా నిర్వహించారు. మహాసభ సందర్భంగా విద్యానగన్‌లోని సీపీఐ(ఎం) కార్యాలయం ముందు పార్టీ సీనియర్ నాయకులు చిలుక బాల్రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యవక్తగా ఆయన హాజరై ప్రసంగించారు. సీపీఐ(ఎం) గ్రామస్థాయి నుండి ఆల్ ఇండియా కమిటీ వరకు మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాసభల ద్వారా పార్టీ నిర్మాణం పటిష్టపరచుకొని ప్రజా సమస్యలపై రాబోయే రోజుల్లో బలమైన ఉద్యమాలు నిర్మించడానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం గడుస్తున్నదని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన, ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. ముఖ్యంగా 6





గ్యారంటీలు అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందాలన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు అందరికీ మాఫీ కాలేదని, వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అదేవిధంగా రైతు భరోసా ద్వారా ఎకరాకు రూ.15వేలు ఇస్తామన్న వాగ్దానం రెండు పంటల కాలం గడుస్తున్న ఈనాటికీ అది ఆచరణలో అమలు కాలేదన్నారు. వివిధ పట్టణాల్లో నిర్మించిన డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ.మల్లయ్య, పరశురాములు, చిలుక బాల్రెడ్డి, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, సీఐటీయూ నాయకులు బి.శ్రీనివాసులు, జి.గున్నమ్మ రామకృష్ణ, తాండ్ర శ్రీను, లకుపత నాయక్, పరమేష్, సాయిలు, వరప్రసాద్, తిరుపతయ్య, ఎల్.బక్కయ్య, ప్రకాష్, పద్మ, భాగ్యలక్ష్మి, రఫీకా సుల్తానా ఉన్నారు.

పేదలపై భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వం : సీపీఐ(ఎం)

ఉప్పునుంతల : బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్ల గడుస్తున్న బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్ అన్నారు. మండలం పరిధిలోని కంసానిపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) 4వ మండల మహాసభలు శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదానీ, అంబానీ, టాటా, బిర్లా బడా పెట్టుబడిదారులకు ఇప్పటివరకు 13లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చిందని పేద ప్రజలకు కార్మికులకు భారాలు మోపడం కేంద్ర ప్రభుత్వానికి తగదని వారు హెచ్చరించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం కోసం ఎర్రజెండా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు పెద్ద ఎత్తున రాబోయే కాలంలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం



లో జిల్లా నాయకులు మల్లేష్, శంకర్ నాయక్, తాలూకా నాయకులు బి.రాములు, శివకుమార్, మండల కార్యదర్శి చింత నాగరాజు, మండల నాయకులు శ్రీరాములు, హుస్సేన్, మల్లయ్య, వెంకటయ్య చంద్రయ్య, నాగయ్య గౌడ్, కిష్టయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలి


- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూలు జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రుటినీ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, నీటిపారుదల, రెవిన్యూ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట పట్టణ ప్రాంతాల పరిధిలో 44,054 దరఖాస్తులు వచ్చాయని, జిల్లా వ్యాప్తంగా గ్రామీణి ప్రాంతాలలో 23,255 దరఖాస్తులు వచ్చాయి, జిల్లా వ్యాప్తంగా మొత్తం 67,309 ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల, వివరాలను మండలాల వారీగా తెలుసుకుంటూ పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రుటినీ ప్రక్రియ 4 దశలలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీలలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జీపీఎస్ ద్వారా సదరు భూమి కో-ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తూ అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్ పరిధిలో వస్తుందో లేదో చెక్ చేసి ధ్రువీకరించాలన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ లెవల్ సర్వే ధృవీకరణ ప్రక్రియ దరఖాస్తులు యాక్సెప్ట్ లేదా రిజెక్ట్ పక్కాగా జరగాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, డీపీఓ రామ్మోహన్ రావు, నీటిపారుదల శాఖ ఈఈ మురళి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్లు ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీఓలు, మున్సిపాలిటీల టౌన్ ప్లానింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

బోడబండ తండాలో కలెక్టర్ పర్యటన..

కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని బోడబండ తండా గ్రామ పంచాయితీలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలతో గురువారం కొల్లాపూర్ మాజీ జడ్పీటీసీ హన్మంతు నాయక్ నాయకత్వంలో కలెక్టర్ బదావత్ సంతోష్, కొల్లాపూర్ ఆర్డీవో యాదగిరి, ఎంఆర్ఓ విష్ణువర్ధన్ రావు గ్రామంలో పర్యటించారు. బోడబండ తండా గ్రామ పంచాయితీలోని అవాస గ్రామాలు అంజనగిరి, బొల్లారం, వడ్డేగుడిసలు, సున్నపు తండాలలో పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులో భూములూ ఇండ్లు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలపై గ్రామంలో పరంపోగు భూములను పరిశీలించారు. బొల్లారం గ్రామంలో అటవీ భూములను, వారి నివాస స్థలాలను పరిశీలన చేసి ప్రభుత్వానికి



నివేదికలు పంపి ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా అంజనగిరి, వడ్డేగుడిసేల నివాసగృహాల కోసం ప్రాజెక్టులో ఉన్న భూ స్థలాలు కేటాయింపు చేసి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. బోడబండ తండా సున్నపు తండాలో ఆర్ అండ్ ఆర్ సమస్యలను వెంటనే ప్రభుత్వానికి పంపి అతి త్వరలోనే పరిష్కారం చేసి వారికి నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.



కనీస వేతనం రూ.26వేలివ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ-కొల్లాపూర్

మున్సిపల్ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం కొల్లాపూర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం కొరకు సమ్మె నోటీసును మున్సిపల్ చైర్మన్ రమ్య, జూనియర్ అసిస్టెంట్ ప్రేమయ్యకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 65వేల మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, డైలీ ఏజ్ తదితర పద్ధతుల్లో పనిచేస్తున్నారు. సిబ్బంది పర్మినెంట్ కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు అమలు కావడం లేదు. పనిచేస్తున్న సమయంలో కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే అటువంటి వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వడం లేదు. కార్మికులకు రక్షణ సౌకర్యాలు కల్పించడం లేదు. రోజు 8గంటలు పని చేయాలని ఉన్న, 10-12గంటలు పని చేస్తున్నారు. కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వం కార్మికుల కనీస వేతన రూ.26వేలు ఇచ్చి, 8గంటల పని దినాన్ని అమలు చేసి, ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్న డిమాండ్ల పరిష్కారానికి సీఐటీయూ ఆధ్వర్యంలో 25న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రాము, ప్రసాద్, భగవాన్, రఘు, లక్ష్మి, చంద్రకళ, చిరంజీవి, కురుమయ్య, చెన్నమ్మ, మల్లికార్జున్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

బస్సులను అద్దెకు ఇవ్వబడును

నవతెలంగాణ-కందనూలు

టీజీఎస్ ఆర్టీసీలో నూతనంగా ప్రవేశపెట్టిన స్కీం వివాహాది శుభకార్యాలకు, టూర్స్‌కు పల్లె వెలుగు గాని, ఎక్స్‌ప్రెస్ గాని, డీలక్స్ గాని, సూపర్ లగ్జరీ బస్సులు గాని ముందస్తు డిపాజిట్ లేకుండా 10శాతం రాయితీతో బస్సులను అద్దెకు ఇవ్వబడునని డిపో మేనేజర్ యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాని కోరారు.

పూసల కులస్తులకు రుణాలు ఇచ్చి ఆదుకోవాలి

- పూసల సంఘం రాష్ట్ర నాయకులు తన్నీరు నరసింహా



నవతెలంగాణ-కందనూలు

సమాజంలో అత్యంత వెనుకబాటుకు గురైన పూసల కులస్తులకు ఆర్థిక రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని పూసల సంఘం రాష్ట్ర నాయకులు తన్నీరు నరసింహ అన్నారు. గురువారం బీసీ వెల్ఫేర్ అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అత్యంత వెనుకబాటుతనానికి గురైన పూసల కులస్తులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సమాజంలో వెనుకబడి సంచార జీవితం గడుపుతూ దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారిని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికైనా పూసల కులస్తులను ఆదుకొని వారికి చేత చేయూత అందించి, ఆర్థిక రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పూసల సంఘం రాష్ట్ర నాయకులు పొదిల రామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి సుధాకర్, వీర ముష్టి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

కరువు జిల్లాలో ఉచిత కంటి వైద్యశాల : ఎమ్మెల్సీ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరువు జిల్లా కందనూలులో ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందించడానికి తూడుకుర్తి గ్రామంలో రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం కంటి వైద్యాలయాన్ని ప్రారంభించనట్లు ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తిలో రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాల 26వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్‌కట్ చేసి ప్రారంభ ఉపన్యాసం చేశారు. సరిగ్గా 26ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన కంటి వైద్యశాలలో లక్షలాది మందికి కంటిచూపు ఇవ్వడం ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణమన్నారు. ఈ ప్రాంతంలో మాకు భూమి లేకపోయినప్పటికీ రైతుల దగ్గర కొని అందజేసి ఆస్పత్రి నిర్మాణానికి సహకరించామన్నారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా పేద ప్రజలు ఉన్నారని ఆర్థిక స్తోమత లేని వారు అంధులుగా ఉండరాదని ఈ గొప్ప నిర్ణయం చేశామన్నారు. రోజుకు వంద మందికి ప్రాథమిక చికిత్స చేసి అవసరమైన వారికి ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఆర్థిక స్తోమత కలిగిన వారు వైద్యం చేయించుకుంటే కొంత డబ్బు చెల్లించాల్సి ఉంటుందన్నారు. దాని ద్వారానే ఆస్పత్రి నడుస్తుందని చెప్పారు. మరో పరిణామం ఏమంటే ఇక్కడికి ప్రాథమిక హెల్త్ సెంటర్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ వస్తుందని చెప్పడం సంతోషకరమన్నారు. 8 కోట్లతో డబల్ రోడ్డు నిర్మాణం చేసి వాహన రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. బడుగు బలహీన వర్గాలు పేదలకు వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆస్పత్రి సిబ్బందికి 26వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్లు నిరంజన్, జోజి భాస్కర్ పాల్గొన్నారు.

అబ్కారీ శాఖ జిల్లా అధికారికి బీఎంపీ వినతి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లాలో బెల్టు షాపులను బందు చేసి నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ ముక్తి పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మధ్య నిషేధ, ఆబ్కారీ శాఖ జిల్లా అధికారి గాయత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ మాట్లాడుతూ జిల్లా అధికారితో మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలలో, పట్టణాలలో ఎక్కడ చూసినా బెల్టు షాపుల ద్వారా మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తూ చిన్న పిల్లలు,మహిళలు అనే తేడాలేకుండా అందరినీ మద్యానికి బానిసలను చేస్తున్నారన్నారు. దీని ద్వారా చాలా మంది మద్యం మత్తులో ఏ పని చేతలేక కుటుంబాన్ని పోషించలేక అప్పులు చేసి అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఒక్కోక వైన్స్ షాపు పరిధిలో 30 బెల్టు షాపులు పెడుతూ క్వార్టర్ మీద రూ.30 నుండి రూ.40, ఒక్కో బీర్ మీద రూ.40 నుండి రూ.60 ఎంఆర్పీ రేటు కంటే అదనంగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ వైన్స్ షాపుల కనుసన్నలలో నడుపుతూ 24 గంటలు అమ్ముతున్నారు. అదేవిధంగా మద్యంతో పాటు కల్తీ కల్లు, సారాయికి



అలవాటు పడి యువకులు సంఘవిద్రోహ శక్తులుగా తయారై నేరాలకు పాల్పడుతున్నారని క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. కావున జిల్లాలో బెల్టు షాపులను, కల్తీ కల్లు, సారా విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బెల్టు షాపులను, కల్తీ కల్లు, సారాను బందు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎంపీ అసెంబ్లీ ఇంఛార్జి నరిగె నరేందర్, జిల్లా కన్వీనర్ కల్మూరి శేఖర్, కర్నె లక్ష్మయ్య, వాసుదేవ్, దళిత నాయకులు కొమ్ము మోహన్, ఓయూ లెక్చరర్ ఓం ప్రకాష్‌పాల్గొన్నారు.

2030లోగా కుష్టు వ్యాధిని పూర్తిస్థాయిలో నియంత్రించాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఉప వైద్యాధికారి డా. వెంకట్ దాస్

నవతెలంగాణ-కందనూలు

2030లోగా కుష్టు వ్యాధిని పూర్తిస్థాయిలో నియంత్రిచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఉప వైద్యాధికారి డాక్టర్ వెంకట్ దాస్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ హాల్‌లో లేప్రా ఇండియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ శిబిరంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పర్యవేక్షకులు, నోడల్ పర్సన్స్‌కు, డాటా ఎంట్రీ



ఆపరేటర్లకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా శిబిరంలో కుష్టు వ్యాధిగ్రస్తుల వివరాలు, చికిత్స, ఫాలోఅప్స్ ఏ విధంగా నికుష్ట్ ఆప్‌లో ఏ విధంగా ఎంట్రీ చేయాలో తెలిపి, దాని గురించి శిక్షణలో వివరించారు. ఈ సందర్భంగా ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట్ దాస్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులను తొలి దశలోనే గుర్తించి, వారికి పూర్తి చికిత్స అందించి, ఏ ఒక్క రోగి కూడా అంగవైకల్యం బారిన పడకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు శరీరంపై స్పర్శ లేని మచ్చల కనిపిస్తే ప్రజలు ఎవరికి వారే స్వచ్ఛందంగా వైద్య సిబ్బందినీ సంప్రదించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు, స్వయం సహాయ బృందాల సభ్యులకు అవగాహన చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా టీకాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.రవికుమార్ నాయక్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి గాలి ద్వారా సోకే అంటువ్యాధి అని, పాపం చేయడం ద్వారా, శాపం వల్ల రాదని ప్రజలను చైతన్య పరిచాలన్నారు. కార్యక్రమంలో లేప్రా ఇండియా ప్రతినిధులు నరసింహ స్వామి, కామేశ్వరరావు, డిప్యూటీ పారామెడికల్ అధికారి సుకుమార్ రెడ్డి, ఆకుతోట మధుమోహన్, వెంకటయ్య, ఆజాద్ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బంది, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

స్క్రాప్(వ్యర్థాల) వ్యాపారాలపైన జీఎస్టీ మినహాయించాలి

కందనూలు : స్క్రాప్(వ్యర్థాల) వ్యాపారాలపై జీఎస్టీ మినహాయించాలని స్క్రాప్ (ఇనుము, చెత్త) కలెక్టివ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కుంభం మల్లేష్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో బీసీ సంఘం కార్యాలయంలో బీసీ నాయకులతో కలిసి స్క్రాప్ వ్యాపారులపైన నకిలీ జీఎస్టీ అధికారులు వసూలు చేస్తున్న అక్రమ వసూళ్ల పైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవాణా మార్గంలో జీఎస్టీ అధికారుల పేరుతో నకిలీ ముఠా వసుళ్లపై ప్రభుత్వం ఇంటలిజెన్స్ అధికారులు నిగ పెట్టాలన్నారు. వీరిపై ప్రభుత్వం ఇంటెలిజెంట్ అధికారులు అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్. జిల్లా యువ సేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య. బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ అరవిందా చారీ. స్క్రాప్ వ్యాపారులు పాల్గొన్నారు.



సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- తేమశాతం నిబంధనలను సవరించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి



నవతెలంగాణ - మక్తల్

సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు.గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మక్తల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో అధిక వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, వేసిన పత్తి పంట పెట్టుబడులు కూడా రాని దుస్థితి నెలకొందని, దీనికి తోడు పండిన పంటను ప్రైవేటు వారికి అమ్మడంతో క్వింటాల్‌కు రూ. 2000 నుంచి 3000 వరకు రైతాంగం నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని , ఇప్పటివరకు పత్తి చేతికొచ్చి రైతాంగం అమ్మకానికి సిద్ధంగా ఉన్న కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీ. ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజ్ , సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ, సీపీఐ(ఎం) నాయకులు నర్సింహా, నయ్యూమ్, రైతు సంఘం నాయకులు అశోక్ , రైతులు లింగారెడ్డి, మారెప్ప, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- సీఎస్‌పి సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ యాదవరెడ్డి

నవతెలంగాణ - నారాయణపేట



రైతు సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు కలిసికట్టుగా వ్యాపారాలు నిర్వహించాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సీఎస్‌పి సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ యాదవరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ అన్నారు. నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ రైతు వేదికలో గురువారం నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాలోని వివిధ రైతు సంఘాల చైర్మన్లు, డైరెక్టర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారభివృద్ధి ఎలా చేసుకోవాలనే విషయాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

నవ తెలంగాణ - క్రిష్టా



మండలంలోని తంగడిగి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం ఎంఈఓ నిజముద్దీన్ ఆకస్మి కంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠ శాల రికార్డులను విద్యార్థి, ఉపాధ్యాయుల హాజరు పరిశీ లించారు. ఉపాధ్యాయులకు పాఠ్యాంశాల బోధనపై పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఉపాధ్యా యులు సమయపాలన పాటించాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందేవిధంగా చూడాలన్నారు. తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యలను పరీక్షించి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విరుపాక్షప్ప, జ్యోతి, అనిల్ కుమార్, ఇమామ్, కాసీం , సీఆర్పీ అమీన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ



నవతెలంగాణ - నర్వ

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 10 వేల బ్రీడ్ పెరటి కోళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీఓ శ్రీని వాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీ డీ మొగులప్ప పాల్గొని పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు. ఒక్కొక్క కోడికి రూ.100 రూపాయల చొప్పున తీసుకొని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నర్వ మండలంలోని ఆయా గ్రామాల ఆసక్తి గల మహి ళా సంఘాల సభ్యులు,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధిని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ధూమపానంకు దూరంగా ఉండాలి

- ప్రాథమిక ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్‌కుమార్

నవ తెలంగాణ - ఊట్కూర్



ధూమపాన కు దూరంగా ఉండాలని ఊట్కూర్ ప్రాథమిక ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్ అన్నారు గురువారం మండల పరిధిలోని కొల్లూర్ మల్లేపల్లి గ్రామలలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధూమపాన నిషేధము పొగాకు ఉత్పత్తులను వాడకుండా బాని సలుగా మారకుండా వ్యాధులకు గురికాకుండా ఉండాలని పాఠశాల విద్యా ర్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని తల్లిదండ్రులకు తర్వాత చుట్టుపక్కల వాళ్లకు తర్వాత సమాజానికి ఈ ధూమపానం వల్ల క్షయ వ్యాధి క్యాన్సర్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, దీనికి దూరంగా ఉంటే ఈ వ్యాధుల నుంచి మనం రక్షించబడతా మన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, సిబ్బందిచే పొగాకు ఉత్పత్తుల బారిన పడకుండా బానిసలుగా మారకుండా సమాజ నిర్మా ణానికి కట్టిబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త మహే శ్వరి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సదస్సును.. విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి

నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ భవనంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కన్వీనర్ సౌట కాశిం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి , ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ గూట విజయ్, కో-కన్వీనర్ దశరథంలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేయాలన్నారు. ప్రస్తుతం భర్తీ చేస్తున్న అన్నీ ఉద్యోగాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న జడ్చర్ల పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి జిల్లా సమావేశానికి నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, ఉప కులాల ప్రజలు, సామాజిక వాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ పరమేష్, మండలాల అధ్యక్షులు జగదీష్, నాగన్న, నాయకులు అదిరాల వెంకటయ్య, కురుమయ్య, చెన్నయ్య అర్జున్, యాకోబు, రమేష్, గోపాల్ పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ - నారాయణపేట

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా పరిధిలోని కాలేజీ, స్కూల్ లలో విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా దేశ సేవ కోసం, ప్రజల రక్షణ కోసం ఉగ్రవాదులు, నక్సలైట్ల కాల్పులలో వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులను నిరంతరం గుర్తుంచుకుంటూ విద్యార్థులకు ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయి పోటీలకు పంపించి బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాసరచన పోటీలు బాగా రాసి రాష్ట్రస్థాయిలో బహుమతులు పొందాలని ఆకాంక్షించారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.9 కోట్లు మంజూరు

- పీఆర్‌ఈఈ, నర్వ మండల ప్రత్యేక అధికారి హీర్యా నాయక్

నవతెలంగాణ - నర్వ

మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం లోని జక్కన్నపల్లి గ్రామ బీటీ రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2.9 కోట్లు మంజూరు చేసినట్లు పీఆర్‌ఈఈ, నర్వ మండల ప్రత్యేక అధికారి హీర్యా నాయక్ తెలిపారు. నర్వ మండల కేంద్రం నుంచి జక్కన్న పల్లి గ్రామానికి త్వరలో బీటి రోడ్డు వేయుటకు గురువారం సంబంధిత అధికారుల బృదం రోడ్డు సర్వే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిదులు సీఆర్‌ఆర్ 2024-25 సవత్సరం నిధుల నుండి 3 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.2.90 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. అదే విదంగ ఇటీ వల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న జక్కన్న పల్లి, లక్కర్ దొడి, కొత్తపల్లి రోడ్ల మరమ్మతులకు పీడీఆర్ నిధుల కింద రోడ్ డ్యాంల నిర్మనానికి ఒక్కో పనికి రూ.5 లక్షల చొప్పున మరో రూ.15 లక్షలు జిల్లా కలెక్టర్ నిధుల నుంచి మంజూరు





చేసిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని, గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరితో పాటు సీఎం రేవంత్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ కల్యాణ్రెడ్డి, ఏఈ ప్రవీన్, ఎంపీడీఓ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, కృష్ణారెడ్డి, శరణప్ప, నరసింహ, నర్వ, జక్కన్న పల్లి గ్రామాల మాజీ సర్పంచ్లు కోట్లనాగిరెడ్డి, ఆంజనేయులు పెద్దనాగి రెడ్డి, సంజీవరెడ్డి, సత్యన్నచారి,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2.40 కోట్లు ..

నవ తెలంగాణ - క్రిష్టా

కృష్ణా మండల కేంద్రం రైల్వే బ్రిడ్జ్ నుంచి గురజాల గ్రామానికి రూ. 2 కోట్ల 40 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకు చొరవ చూపిన ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరిను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు గురువారం కలిసి శాలువా పూల మాలతో పుష్పగుచ్చం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చాలా రోజుల బీటీ రోడ్డు కల నెరవేరినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ, రవి గౌడ పాటిల్, సోమసంతోష్ శెట్టి, లింగప్ప పాల్గొన్నారు.

నేడు చలో హైదరాబాద్

నవ తెలంగాణ - నారాయణపేట

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని కోరుతూ అక్టోబర్ 25న శుక్రవారం హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయం వద్ద జరుగు మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర నిర్వహించిన గేట్ సమావేశంలో బలరాం కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంటాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరిని బేషరతుగా పర్మినెంట్ చేయాలని కోరారు. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య, వాటర్, ఎలక్ట్రిసిటీ, కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ స్టాఫ్ తదితర విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా శ్రమ దోపిడీకి ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. పర్మినెంట్ వర్కర్లతో సమానంగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్న వేతనంలో మాత్రం కాంట్రాక్టర్స్ కార్మికుడికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు



తీర్పునిచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సోచనీయమన్నారు. తెలంగాణ ఆవిర్భవిస్తే కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతి ఉండదని చెప్పిన పాలకులు దాని గురించి మర్చిపోయారని విమర్శించారు. నేడు హైదరాబాద్‌లోని జరిగే సీడీఎంఏ కార్యాలయం వద్ద జరుగు మహాధర్నాకు అత్యధిక సంఖ్యలో మున్సిపల్ కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు హన్మంతు, కోశాధికారి సాయిలు, నాయకులు గణేష్, గోవిందు మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ పోతే.. పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి

- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మొబైల్ ఫోన్ పోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ టీ . శ్రీనివాస రావు సూచించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని గ్రివెన్స్ హాల్‌లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 57 మంది బాధితుల మొబైల్ ఫోన్లను ఆయా స్టేషన్‌లలో సీఈఐఆర్ పోర్టల్ విధులు నిర్వహించే సిబ్బంది ఎస్పీ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ దొంగలించబడిన, పోగొట్టుకున్న ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జాగ్రత్తగా ఉంచుకోవడంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. మొత్తం 57 ఫోన్‌లను నూతన టెక్నాలజీ ఐటీ కోర్ నుంచి ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగిందనీ , అందుకు కృషి చేసిన ఐటీ కోర్ ఎస్సై రజిత , అన్ని పోలీస్ స్టేషన్ లలో సీఈఐఆర్ పోర్టల్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా మొబైల్స్ అందుకున్న బాధితులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో ఐటీ సెల్ ఇన్‌చార్జి ఎస్సై రజిత, పోలీస్ స్టేషన్ లలో సీఈఐఆర్ పోర్టల్ వి ధులు నిర్వహించే పోలీస్‌అధికారులు, మొబైల్స్ పోగొట్టుకున్న బాధితులు పాల్గొన్నారు.

గర్భకోశవ్యాధి నివారణ చికిత్స శిబిరం

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఎల్కూర్ గ్రామంలో మండల పశువైద్యాధికారులు డా యామిని సాయి , డా ఉష , వినయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకో శ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 15గేదెలు , 5 ఆవులలో చూలుపరీక్ష ఎదకురాని పశువులకు పరీక్షించి చికిత్స అందించారు. 20 దూడలకు ఉచిత నట్టల నివారణ మందులు తాగించారు. జిల్లా పశువైద్యాధికారి పీ. వెంకటేశ్వర్లు, ప్రాంతీయ పశువైద్యాశాల, గద్వాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ యూఆర్. రమేష్ మాట్లాడుతూ పాడి పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. చూడిపశువుల పోషణ పశుగ్రాసాల సాగు పై అవగాహన కల్పించారు. లింగనిర్ధరిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయిస్తే 90శాతం కంటే ఎక్కువ మేలు జాతి ఆడా దూడలు పుట్టి రైతులకు పశుపోషణ మరింత లాభాసాటిగా మారుతుందన్నారు. 154 తెల్లపశువులు , 53 గేదెలకు ఉచిత గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో దరూర్ మండల పశు వైద్యధికారి డాక్టర్ ఎన్. వెంకట్రాజు, రాజేంద్ర వీపీ , ప్రగతి వీపీ , అర్జున్ సింగ్ వీపీ, రామాంజనేయులు, రాము , రమేశ్వరయ్య, మధులు పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్

నవ తెలంగాణ - నారాయణపేట

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షత వహించగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ముఖ్యవక్తగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వవలసిన రూ.6 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇదివరకు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం సరైనది కాదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని, అధికారంలోకి వస్తే రాష్ట్రంలో విద్యారంగాన్ని గాడిలో పెడతానమని తెలంగాణ విద్యార్థి లోకానికి హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలనే కొనసాగిస్తూ, విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన విద్యార్థుల వెతలు, తలరాతలు మాత్రం మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్ విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువులు, జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గత మూ డేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్స్ రాక పోవడంతో డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే ఆర్థిక స్థోమత లేక పీజీ ఇతర వృత్తి విద్య కోర్సుల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత విద్యలో అడ్మిషన్ పొందలేక విద్యార్థుల విలువైన జీవితాలను నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాలతో



చర్చలు జరిపి పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పంది ంచకపోతే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనం తరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో జయసుధకు సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి గౌస్, నాయకులు మహేష్, సురేష్, నవిత, నవ్య శ్రీ, అఖిల, అశ్విని, శ్వేత, స్వరూప, ప్రీతి, శిరీష, అజయ్, నరేష్, సాగర్, రాజు, శ్రీను, గణేష్,విష్ణు, అంజి, నరసింహలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలను పరిష్కరించాలి : డీహెచ్‌పీఎస్

నవతెలంగాణ - తాడూర్

దళితుల సమస్యలను పరిష్కరించాలని డీ హెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ కోరారు. గురువారం తాడూరు మండలం ఆకు నెల్లికుదురు గ్రామంలో డీహెచ్పీఎస్ కమిటీ వేసినా అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆయన మాట్లాడుతూ దళిత వాడలు సమస్యలకు నిలయాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైన్సు టెక్నాలజీ సాంకేతిక రంగాల్లో దేశం ఎంతో అభివృద్ధి చెందుతున్న ఇంకా గ్రామీణ ప్రాంతాలలో దళితులను జంతువుల కంటే హీనంగా చూస్తున్నారని అంటరానితనం ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితవాడలలో సీసీరోడ్లు, కరెంటు, నీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణ మాఫీ నేటికీ కాక రైతంగం తీవ్ర ఆందోళనలో ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అని గొప్పలు గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వం ఆచరణలో ఇప్పటికీ 45 శాతం పైగా రైతాంగానికి రుణమాఫీ



చేయలేదని,అలాగే డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మిస్తామని చెప్పడం తప్పా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. చాలా మంది దళిత, బలహీన వర్గాలు ఇల్లు లేక గుడిసెలలో కాపురాలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇల్లు కట్టుకునే స్తోమత ఉన్నవారికి ఆరు లక్షలు ఇవ్వాలని, స్థలం లేని వారికి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు ఊషన్న, కృష్ణయ్య, నిరంజన్, నరసింహ, బాలయ్య, శ్రీను, బాలస్వామి, బాల పేరులతో 17 మందితో కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ - అయిజ

అయిజ పట్టణ కేంద్ర వేదిక పై పిలుపునిచ్చిన మాల మహానాడు నాయకులు ఈ నెల 27వ తేదీన నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక మాల మహానాడు నాయకులు, పిలుపునిచ్చారు.అలంపూర్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి మాలలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఆత్మగౌరవ సభకు సంబంధించిన పోస్టర్ ను ఐజ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌక్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు రంగముని మాజీ ఎంపిటిసి మునిస్వామి, శేఖర్ రాము, మల్లి కార్జున్, గునల్ నరసింహులు,మాల వీరేష్ , శ్రీకాంత్,తాయప్ప ,వెంకటాన్న, ప్రవీణ్,, లింగన్న,పరశురాముడు, మునిస్వామి, రవి, సాయి, గణేషు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు...



పేదింటి ఆడపడుచులకు పెద్దన్న సీఎం

- కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పేదింటి ఆడపడుచులకు పెద్దన్న సీఎం రేవంత్‌రెడ్డి అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండలం వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీమూరాక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికలలో ఆశీర్వదించి మరొక్కసారి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల తర్వాత కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ధరూర్ మండలంలోని పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కొందరు కళ్యాణ లక్ష్మీ చెక్కులు రావని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారని, ప్రతి ఒక్కరూ కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కులకు నమోదు చేసుకోవాలన్నారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి అధికార పార్టీలోని సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గతంలో గద్వాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నామో.. భవిష్యత్తులో కూడా మరింత అభివృద్ధి చేసుకునే విధంగా తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవహనుమంతు, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలో పర్యటించిన..

పీ.యూలో సమస్యలను పరిష్కరించాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పాలమూరు యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్, పీ.యూ ఇన్‌చార్జ్ మాట్లాడుతూ గద్వాల జిల్లాలోని పీజీ సెంటర్లో నూతన అకాడమిక్ భవనం,పరిపాలన భవనాలను త్వరగా పూర్తిచేసి ప్రారంభించాలని కోరారు.విద్యార్థులుఎక్కువగా రావడం వలన తరగతి గదులు సరిపోవడం లేదని, బోధనకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. సైన్స్ కోర్సులు ఆర్గానిక్ కెమిస్ట్రీ, బయో కెమిస్ట్రీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్, మాథ్స్ , ఎంఏ పొలిటికల్ సైన్స్, హిస్టరీ, ఎకనామిక్స్, ఎమ్మెస్ డబ్ల్యూ, జియాలజీ లను ప్రవేశపెట్టాలని అన్నారు.కొల్లాపూర్, వనపర్తి పీజీ సెంటర్‌లలో పూర్తిగా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ లో నూతన కోర్సులైన హిస్టరీ, జర్నలిజం ,లైబ్రరీ ఇన్ సైన్స్ తదితర కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. బాలికలకు సంబంధించిన నూతన హాస్టల్ పనులు పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్‌కు విద్యార్థులు ఫీజును చెల్లించినప్పటికీ యూనివర్సిటీ అధికారులు కనీస సౌకర్యాలను కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యూనివర్సిటీలో , అన్ని పీజీ సెంటర్లలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. అన్ని పీజీ సెంటర్లలో నాన్ టీచర్ స్టాఫ్‌ని భర్తీ చేయాలన్నారు. పీజీ సెంటర్లలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు రామకృష్ణ, మహేష్, వెంకటేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలను పరిష్కరించాలని..

పంచాయతీ కార్యదర్శికి వినతి



నవతెలంగాణ - గట్టు

మండలంలోని బలిగేరా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీ.ఎస్.పీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారి ఏసురాజు గురువారం పంచాయతీ కార్యదర్శి సురేష్‌కు వినతి పత్రం అంద జేశారు. గ్రామంలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేసి రోడ్లమీద నీరు పార కుండా చూడాలని పేర్కొన్నారు.మరుగుదొడ్లు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో పోల్ ఫ్లడ్ లైట్స్ వేయించాలని, బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలని, డ్రాపౌట్స్ కాకుండా చూడాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు గ్రామానికి సక్రమంగా ఖర్చు చేయాలని, నిధులు పక్క దారి పట్టడుండా, నాసిరకమైన పనులు చేయకుండా చూడాలని కోరారు.నిధుల వివరాలు, ఖర్చు చేసిన వివరాలు గ్రామ పంచాయతి నోటీసు బోర్డుపై రాయాలని, మొక్కలను సంరక్షించాలని, అంగన్‌వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా అందించేవిదంగా చూడాలన్నారు.పాత ఇళ్లు కూల్చాలని , ఎస్సీ కాలనీ మెన్ రహదారికి సీసీరోడ్డు వేయించాలని అన్నారు. నిత్యం వాటర్ ట్యాం కులు శుభ్ర పర్చాలని, మిషన్ భగీరథ నీటి సమస్య రాకుండా చూడాలని పేర్కొన్నారు. గ్రామంలో నిత్యం పర్యవేక్షిస్తూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవన్న తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్‌మాన్‌పై చర్యలు తీసుకోవాలి

- గ్రామ రైతు సురేష్



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని రేవులపల్లి గ్రామానికి చెందిన సురేష్ పొలానికి సంబంధించిన పాస్‌పుస్తకం ప్రభుత్వ అధికారులు పోస్టులో ఇంటికి పంపగా అట్టి రైతు పాస్ పుస్తకాన్ని పోస్ట్ మాన్ విశ్వేశ్వర్ రెడ్డి తనకు ఇవ్వకుండగా పొలం విషయంలో వ్యక్తిగతంగా తగాదా ఏర్పరచుకున్న మా నాన్న రెండవ భార్య సరోజ అలియాస్ జయమ్మకు పాసు పుస్తకాన్ని అందజేశారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పోస్ట్ మాన్ విశ్వేశ్వర్ రెడ్డిని విధుల నుంచి తప్పించాలని జిల్లా అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్‌ను కోరారు. పోస్ట్ మాన్ రైతు పాస్ పుస్తకం సంబంధించి నా పూర్తి అడ్రస్ , సెల్ నెంబర్ ఉన్నా ఎలాంటి సమాచారం ఇవ్వకుండగా ఏకపక్ష ధోరణితో ఆమెకు అందజేయడం తనను మోసం చేయడమేనన్నారు.జిల్లా అసిస్టెంట్ పోస్టల్ సూపరిం టెండెంట్ స్పందించి సరోజ అలియాస్ జయ్యమ్మ నుంచి పోస్ట్ మాన్ విశ్వేశ్వర్ రెడ్డి ద్వారా పాసుపుస్తకాన్ని అందజేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

రోగులకు అందుబాటులో ఉండాలి

- ఎన్సీడీ జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల అర్బన్ రాంనగర్ , వంటెల్ పెట్ స్టాఫ్, ఆశా కార్యకర్తలకు ఎన్‌సీడీ ప్రోగ్రాం పై రివ్యూ నిర్వహించారు. అందులో భాగంగా ప్రతినెల బీపీ, షుగర్ ఉన్నవారికి ఫాలప్ నిర్వహించాలని, జిల్లాలో పర్సెంటేజ్ చాలా తక్కువ ఉం దని.. జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్ అన్నారు. గురువారం ఆశా కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ప్రతినెలా వార్డు ప్రజలకు పరీక్షల అనంతరం మందులు ఇచ్చిన తర్వాత ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ నిర్వహించాలని అన్నారు. అదే విధంగా జిల్లా ఆసుపత్రిలోని వసతులు... అనగా ఎల్డర్లీకేర్, పాలియేటివ్ కేర్, ఎన్సీడీ క్లినిక్, మెంటల్ హెల్త్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని, వార్డు ప్రజలు ఈ అవకాశాలన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ పీహెచ్ఎం హనుమంతు, నరసింహులు, ఏఎన్ఎంలు మార్తా, సువర్ణ, రంగమ్మ, సూర్యకాంతమ్మ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను..

క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. గురువారం గద్వాల్ మున్సిపల్ పరిధి, ఎర్రవల్లి లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న విధానాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సక్రమంగా పరిశీలించి ప్రతి దరఖాస్తు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రసందర్శనలో భాగంగా మొబైల్ యాప్‌ను ఉపయోగించి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ ప్లాట్స్ ప్రాంతాన్ని , ప్లాట్ గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన రాళ్లను ఆయన పరిశీలించారు. లే అవుట్ పేర్లు, యజమాని వివరాలు, చదరపు గజాల పరిమాణం, రోడ్డు ప్రభావిత ప్రాంతం వంటి అంశాలను పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్లాట్ ఫోటోలను, లాటిట్యూడ్-లంగిట్యూడ్ నాలుగు వైపులు, డాక్యుమెంట్ల అప్‌లోడ్ విషయంలో ముఖ్యంగా లే అవుట్ సంబంధిత పత్రాలపై పూర్తి జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రభుత్వ భూములను గుర్తిస్తూ, భూములు నీటి వనరుల బఫర్ జోన్ , నాలా, చెరువులు, కోర్టు కేసులు ఇలాంటి విషయాలను పరిశీలించుకునలని సంబంధిత అధికారులకు సూచించారు.దరఖాస్తుదారులను సంప్రదించి సమయానుసారం అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు.ప్రతిరోజూ వచ్చిన దరఖాస్తులను పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. మున్సిపల్, గ్రామ స్థాయిలో నీటి పారుదల శాఖ పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరకాస్తులను త్వరగా పూర్తిచేయాలని నీటి పారుదల ఈ.ఈని ఆదేశించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్, రెవెన్యూ, నీటి పారుదల శాఖల అధికారుల సమన్వయంతో పని చేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. అనంతరం ఎర్రవల్లి మండలంలోని ఎర్రవల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని డాక్యుమెంట్లు, లే అవుట్ మ్యాప్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీపీఓ, పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అప్రోచ్ రోడ్లు, రహదారికి ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు. సమీపంలోని నీటి వనరులను పర్యవేక్షించాలని నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు.ఆన్‌లైన్‌లోఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని, సంబంధిత దరఖా స్తుదారులను కాల్ చేసి, పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్, డీపీఓ శ్యాంసుందర్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస రావు, టౌన్ ప్లానింగ్ అధికారి కు ర్మన్న, ఆర్.ఐ లు ,ఏ.ఈ లు, పంచాయత్ సెక్రటరీ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలి..

విద్యార్థులు మంచి మార్కులు సాధించే విధంగా నాణ్యమైన విద్య బోధించాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ ఆదేశించారు.గురువారం ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని టీ.జీ. రెసిడెన్షియల్ స్కూల్ , కాలేజీ (బాలుర) ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, హాస్టల్, మెస్ తదితర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి, సబ్జెక్టుల వారీగా వారి విద్యాసామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సంవత్సరం మంచి మార్కులు సాధించడంతో పాటు ఉత్తమఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులకు పాఠాలు స్పష్టంగా, అర్థమయ్యే విధంగా బోధించాలని, తద్వారా వారు సులభంగా అర్థం చేసుకుని మంచి ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. ప్రతి విద్యార్థి యూనిఫామ్‌లో ఉండాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ వారి విద్యాసామర్థ్యాన్ని పరిశీలిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటానికి సరైన ఆహారం చాలా అవసరమని, అందుకు మెనూ ప్రకారం ప్రతిరోజు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాఠశాలలో విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, పాఠశాల ఫలితాలు మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు ..

సమాజం, పోలీస్ సేవలపై అవగహన పెంచుకోవాలి

- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు విద్యతో పాటు సమాజం, పోలీస్ సేవలపై అవగహన పెంచుకోవాలని ఎస్పీ టీ. శ్రీనివాసరావు అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ(పోలీస్ ఫ్లాగ్ డే) లో భాగంగా పోలీస్ పరెడ్ గ్రౌండ్‌లో గురువారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన చివరి రోజు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని విద్యార్థులకు అవగహన కల్పించారు. విద్యార్థులు చదువులో చురుకుగా ఉండటంతో పాటు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పరిణామాల పై, పోలీస్ వ్యవస్థ ప్రజలకు అందిస్తున్న సేవల పై అవగాహన కలిగి ఉండాలని ఓపెన్ హౌస్ స్టాల్స్‌ను వీక్షించేందుకువచ్చిన విద్యార్థులకు ఎస్పీ సూచించారు. ఓపెన్ హౌస్ స్టాల్స్ మూడవ రోజు (చివరి రోజు) లో బాగంగా సోషల్ వెల్ఫేర్ స్కూల్స్‌కు చెందిన 600 మంది విద్యార్థులు ఓపెన్ హౌస్ స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని 3రోజుల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని ఫంక్షన్నింగ్ ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు షీ టీం, సైబర్ సెక్యూరిటీ వింగ్, కమ్యూనికేషన్, ఆంటీ డ్రగ్ యూనిట్, ఆయుధ ప్రదర్శన, డాగ్ స్క్వాడ్, బీడీ , బాంబు డిస్పోజల్ స్టాల్స్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని చదవాలని, మొబైల్స్‌ను అవసరం మేరకు వినియోగించాలని, అనవసరమైన లింక్‌లు ఓపెన్ చేయడం వల్ల, ఫోటోస్ డీపీ పెట్టుకోవడం వల్ల ఫోటోస్ మార్ఫింగ్ జరిగి సైబర్ నేరాలకు గురయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలనీ సూచించారు. విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు, ఆర్.ఐ లు వెంకటేష్, హారీఫ్, ఆర్. ఎస్సై లు , ఉపాధ్యాయులు, 600 మంది సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో పర్యటించిన .. ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని పెద్ద తండా పల్లెప్రకృతి వనం, డంపింగ్ యార్డును , చిన్నతండా స్కూల్‌ను గురువారం రెండవ రోజు ట్రైనింగ్ ఐఏఎస్, ఐపీఎస్ అధి కారులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లలకు లెక్కలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ ఫౌండేషన్ ద్వారా బాగ్స్ , మ్యాట్ పంపిణీ చేశారు. హార్టికల్చర్‌పై రైతులతో మాట్లాడి దిగుబడి మార్కెటింగ్ పై ఆరాతీశారు. అలాగే జన్ సహాస్ మరియు ఆశ్రయ ఫౌండేషన్ గ్రీన్ సోల్ వారి ఆధ్వర్యంలో చిన్న తండా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ట్రేనీ ఐఏఎస్ అధికారుల చేతుల మీదుగా స్కూల్ బ్యాగులు , రీడింగ్ మ్యాట్, కిట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పరిశీలించారు. ముందుగా ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాల యంలో డెవలప్మెంట్ ఆక్టివిటీస్ ఏం జరుగుతున్నాయని, అలాగే ధరణి పోర్టల్ ఎలా ఉందని, రెవెన్యూ వ్యవస్థపై అడిగి తెలుసుకున్నారు.మహిళా సమైక్య భవనంలో మహిళా సంఘాల సభ్యులు, హైస్కూల్‌కి చేరుకొని విద్యార్థులతో ముఖముఖీ అయ్యారు.మేజర్ గ్రామ పంచాయతీ, రైతు వేదిక ను పరిశీ లించారు. హాస్పిటల్‌ను సందర్శించి అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ , ఎంపీవో , ఐసీడీఎస్ ప్రాజెక్టు ఇన్‌చార్జ్ , సెక్రటరీలు, ఈజీఎస్ అధికారులు, గ్రామ మాజీ సర్పంచ్ టీచర్లు ,హెచ్ఎం రమేష్, ఆశ్రయ ఫౌండేషన్ సభ్యులు ప్రతాప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవాలయంలో ప్రత్యేక పూజలు..

మండలకేంద్రంలోని స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ట్రైనీ కలెక్టర్లు గురువారంసందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలో అర్చనలు చేయిం చారు. అనంతరం పట్వారి అరవిందరావు వారికి దేవాలయ విశిష్టతను వివరి ంచారు.అనంతరం స్వామివారి శేషవస్త్రం, చిత్రపటాన్ని వారికి బహుకరించారు.

పెద్దతండాలో ముగింపు..

మండలంలోని పెద్దతండా గ్రామ పంచాయతీలో గత మూడు రోజులుగా ట్రైనీ అధికారులు గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామఅధికారులు, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పెద్దతండా గ్రామానికి ట్రైనింగ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఐదుగురు వచ్చారు. జమ్మూ కశ్మీర్ ,ఢిల్లీ ఉత్తర భారత దేశం నుంచి రావడంతో హిందీ భాషలో ఉన్న గ్రంథాలు గ్రామ పంచాయితీ ద్వారా బహుకరించారు. పెద్ద తండా గ్రామ మాజీ సర్పంచ్ తాన్య నాయక్ , అంగన్వాడీ టీచర్ చిట్టెమ్మ , గ్రామసెక్రటరీ లక్ష్మణ్ , నాయక్ , పాండు' వంశిలు తీసుకువచ్చిన 'హిందీ గ్రంథాలను శీను నాయక్‌తో కలిసి ఐఏఎస్ అధికారులకు అందజేశారు.





చికిత్స పొందుతూ బాలిక మృతి





నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని బిజ్జారం గ్రామానికి చెందిన మైనర్ బాలిక రాజేశ్వరి (13) కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం అక్రమంగా దొంగతనం కేసు మోపడం వల్ల పోలీసులు స్టేషన్ కు పిలిపించడంతో భయాందోళనకు గురై ఆత్మహత్యాయత్నంకు పాల్పడినట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. చేయని నేరానికి రెండు నెలల క్రితం బంగారు పోయిందని చెప్పి మళ్లీ దొరికిందని చెప్పి ఇంటికి పంపించి పది రోజుల క్రితం మళ్లీ దొంగతనం జరిగిందని చెప్పి అక్రమంగా కేసు మోపిన బండ్ల రాజశేఖర్‌రెడ్డి పై వెంటనే చర్యలు తీసుకొని హత్య కేసు నమోదు చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. అధికారం, డబ్బు అండదండలతో చట్టంకు తప్పించుకుని తిరుగుతున్న ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

రాజేశ్వరితల్లిని కిడ్నాప్ చేసి బేర సారాలు..

మల్దకల్ మండలం బిజ్జారం గ్రామానికి చెందిన వడ్డెర కవితను బాలిక రాజేశ్వరి చనిపోయిందనే విషయం తెలుసుకున్న వెంటనే సీడ్ ఆర్గనైజర్లు ఆమెను కిడ్నాప్ చేసి గద్వాలకు తీసుకువచ్చి బేరసారాలు ఆడుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గద్వాల సీడ్ ఆర్గనైజర్ రాజశేఖర్ రెడ్డి ఇంట్లో వెట్టి చేస్తున్న రాజేశ్వరి(16) పై బంగారం చోరీ నింద మోపగా అవమాన భారంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన బాలిక, చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో మల్దకల్ మండల ప్రజా ప్రతినిధి ఇంట్లో బాలిక మృతి నేపథ్యంలో కుటుంబసభ్యులతో బేరసారాలకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

మైనర్ బాలిక మృతి బాధాకరం ..

- నిందితులను తక్షణమే రిమాండ్‌కు పంపాలి
- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన మైనర్ బాలిక రాజేశ్వరి మృతి బాధాకరమని బహుజన్ సమాజ్ పార్టీ మల్దకల్ మండల అధ్యక్షులు ఉల్లిగడ్డల గోవిందు అన్నారు. జిల్లాలో ఒక సీడ్ ఆర్గనైజర్ బాలికను పనిలో పెట్టుకుని దొంగతనం చేసిందన్న నెపంతో తప్పుడు కేసు పెట్టడంతో బాలిక మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేసి కర్నూలు పట్టణంలో 13 రోజుల పాటు చికిత్స పొందుతూ.. మృత్యువుతో పోరాడి నేడు తనువు చాలించడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి మృతురాలికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలిక మృతికి కారణమైన నిందితులను తక్షణమే జైలుకు పంపాలన్నారు. స్థానిక పోలీసులు కేవలం ఒకరిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సరి కాదన్నారు. మైనర్ బాలికను పనిలో పెట్టుకున్న కుటుంబం మొత్తంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. అందర్నీ రిమాండ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బలిసిన రాజు, ప్రధాన కార్యదర్శి నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీకి తరలిన పీడీఎస్‌యూ శ్రేణులు



నవతెలంగాణ - గట్టు

మండలం నుంచి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఏర్పడి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే అర్ధ శతాబ్దోత్సవ సభకు జిల్లా నుంచి పీడీఎస్‌యూ శ్రేణులు గట్టు మండలం నుంచి నుంచి బయలుదేరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లాఅధ్యక్షులు హాలింపాషా, తిమ్మారెడ్డి, రామిరెడ్డి, క్రాంతి కుమార్,రాజు,రాకేష్, బీమేష్, కృపవరం, వీరేష్, రాజు తదితరులు ఉన్నారు.